సాక్షి
వైఎస్సార్ జిల్లా

ఆదివారం । 10 । మార్చి । 2024

I



ఎయిర్ పోర్టుకు కొత్త శోభ
కడప విమానాశ్రయం కొత్త శోభను సంతరించుకుంటోంది. న్యూ టర్మినల్ భవన నిర్మాణానికి ప్రధానిమోదీ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నారు. -IIలో



అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధి
ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరుగుతోందని డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. -IIలో

గరిష్టం/కనిష్టం
36.3/25.8

వాతావరణం
జిల్లాలో శనివారం 25.8 - 36.3 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 8.2 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
- కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం


పట్టువస్త్రాలు తీసుకొస్తున్న టీటీడీ సిబ్బంది

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట కోదండరామస్వామి దేవాలయంలో శనివారం మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మూలవిరాట్‌కు అభిషేకం జరిపారు. పట్టు వస్త్రాలు, పూలమాలలతో సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో తెల్లవారుజాము నుంచే స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

సహకారశాఖలో పదోన్నతులు


సుభాషిణి

కడప అగ్రికల్చర్: జిల్లా సహకార శాఖలో పనిచేస్తున్న పలువురు సిబ్బందికి రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఇందులో భాగంగా జిల్లా ఇన్‌చార్జి కోఆపరేటివ్ ఆఫీసర్(డీసీఓ)గా పనిచేస్తున్న సుభాషిణికి జిల్లా రెగ్యులర్ డీసీఓగా పదోన్నతి కల్పించారు. జిల్లా కోఆపరేటివ్ ఆడిట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న అరుణకుమారికి అనంతపురం డీసీఓగా, డీసీసీ బ్యాంకులో డిప్యూటీ రిజిస్ట్రార్ ఓఎస్‌డీగా పనిచేస్తున్న గుర్రప్పకు నెల్లూరు జిల్లా డీసీఓగా పదోన్నతి కల్పించారు.

ప్రశాంతంగా కౌన్సెలింగ్


పత్రాలను పరిశీలిస్తున్న డీఈఓ అనురాధ

కడప ఎడ్యుకేషన్: జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో శనివారం డీఈఓ మర్రెడ్డి అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి కౌన్సెలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో సెకండరీ గ్రేడ్ టీచర్స్‌గా పనిచేస్తున్న వారికి స్కూల్ అసిస్టెంట్స్ (స్పెషల్ ఎడ్యుకేషన్)గా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి సంబంధించిన సర్టిఫికెట్లు, సర్వీస్ రిజిస్టర్లను పరిశీలించారు. ఇందులో భాగంగా ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో ఆరుగురు సెకెండరీ గ్రేడ్ టీచర్స్‌కు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించారు.కార్యక్రమంలో డీఈఓ మర్రెడ్డి అనురాధ, ఏడీ మునీర్‌ఖాన్, సిబ్బంది నాగేశ్వరెడ్డి, ఏసన్న, విశ్వనాథరెడ్డిలు పాల్గొన్నారు.

11న ఇన్‌స్పైర్ పోటీలు
రాయచోటి: ఈనెల 11 నుంచి రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మనాక్ పోటీలను చిత్తూరు జిల్లా పలమనేరులో నిర్వహించనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ పోటీలకు అన్నమయ్య జిల్లా నుంచి 21 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు.

వెల్లాల ఆలయ చైర్మన్‌గా జగదీశ్వర్‌రెడ్డి



రాజుపాళెం : మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వెల్లాల చెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వరస్వామి ఆలయాల చైర్మన్‌గా బుక్క సముద్రం జగదీశ్వరరెడ్డిని నియమితులయ్యారు. ఈమేరకు ఉత్తర్వులు వచ్చాయి. గతంలో ఆలయ చైర్‌పర్సన్ కానాల విజయలక్ష్మి పదవీకాలం పూర్తి కావడంతో జగదీశ్వరరెడ్డిని నియమించారు. కమిటీ సభ్యులుగా బీరం వెంకటరామిరెడ్డి, నల్లదిమ్ము సౌజన్య లక్ష్మి, జీరెడ్డి సుప్రజ, నాగేళ్ల ఆనందుడు, దగ్గుపాటి రమాదేవి, మంగళి సుబ్బలక్షుమ్మ, కొర్రపాటి దాసమ్మ, పెద్ద రామిగాళ్ల రాములమ్మలను నియమించారు. చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం సాయంత్రం నిర్వహించనున్నారు.

సుందర స్వప్నం సాకారం

- తుది దశకు చేరుకున్న బుగ్గవంక సుందరీకరణ
- తప్పనున్న ట్రాఫిక్ సమస్య
- టీడీపీ ప్రభుత్వంలో ఒక్క అడుగు ముందుకు సాగని పనులు
- వరదల నుంచి ప్రజలకు ఉపశమనం


బుగ్గవంక కాలువ


బుగ్గవంక ప్రొటెక్షన్ వాల్ ఆనుకుని వేసిన తారురోడ్డు

కడప సిటీ: కడప నగరంలో బుగ్గవంక కష్టాలు ప్రజలకు తీరని వ్యథగా ఉండేవి. 2004కు ముందు ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి తాము అధికారంలోకి వస్తే బుగ్గవంక సుందరీకరణ పనులు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు నిధులు మంజూరు చేసి పనులు కూడా చేపట్టారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో బుగ్గవంక వరద ఉధృతితో రవీంద్రనగర్, కాగితాలపెంట, పరిసర ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ఇళ్లల్లోకి నీరు చొరబడి తీవ్ర నష్టం వాటిల్లింది. కొంతమేర ప్రాణ నష్టం కూడా జరిగింది. కానీ టీడీపీ ప్రభుత్వం వీటి గురించి పట్టించుకోలేదు. 2004లో జిల్లావాసి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రూ. 49 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. తర్వాత అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2020లో బుగ్గవంకకు కొంతమేర వరద రావడంతో ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం పనులు తుది దశకు చేరుకున్నాయి. బుగ్గవంక సుందరీకరణ విషయంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలదే ప్రధానపాత్ర అనడంలో ఎలాంటి సందేహం లేదు.

పట్టించుకోని టీడీపీ ప్రభుత్వం

టీడీపీ హయాంలో బుగ్గవంక వరదలకు రవీంద్రనగర్, కాగితాలపెంట ప్రాంతాలు జలమయం అయ్యాయి. పెద్ద ఎత్తున ఆస్తినష్టం జరిగింది. ఈ పరిస్థితి తరుచూ తలెత్తడంతో బుగ్గవంక పరివాహక ప్రాంతంలో ఉన్న చాలామంది ఇళ్లను కోల్పోవాల్సి వచ్చింది. ప్రజలు ఇళ్లను వదిలేసి సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంత జరిగినా అప్పటి టీడీపీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు. బుగ్గవంక ఆధునికీకరణ పనులను గాలికి వదిలేసింది. అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి తమ ప్రభుత్వం వస్తే బుగ్గవంకకు వచ్చే వరదల వల్ల జనం నష్టపోకుండా, ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 2004లో ఆయన ముఖ్యమంత్రి అయ్యాక కడప నగర వాసులకు ఇచ్చిన మాట మేరకు బుగ్గవంక సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టారు.

వరదలు వచ్చినా...భయం లేదు

బుగ్గవంక సుందరీకరణ పనులు దాదాపు పూర్తి కావస్తుండడంతో భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసినా, బుగ్గవంకకు వరద వచ్చినా లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎలాంటి భయానికి గురికావాల్సిన అవసరం లేదు. ఇళ్లల్లోకి నీరొచ్చే పరిస్థితి లేదు. డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, నగర మేయర్ సురేష్‌బాబు, జిల్లా కలెక్టర్ విజయ రామరాజు నేతృత్వంలో ఇరిగేషన్ అధికారులు ప్రణాళికాబద్ధంగా బుగ్గవంక ఆధునీకరణ పనులు చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


బుగ్గవంక కాలువ డ్రోన్ వ్యూ

తగ్గనున్న దూరం

ప్రధానంగా బుగ్గవంక సుందరీకరణ పనులను పరిశీలిస్తే రైల్వే వంతెన వద్ద నుంచి ఆల్మాస్ పేట వరకు ఎనిమిది కిలోమీటర్ల దూరం ఉంది. ఈ 8 కిలోమీటర్లకు ప్రొటెక్షన్ వాల్ నిర్మించారు. వైఎస్సార్ హయాంలోనే 6.4 కిలోమీటర్ల మేర పనులు పూర్తి కాగా, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో మిగతా పనులు పూర్తయ్యాయి. ఈ ప్రొటెక్షన్ వాల్‌కు ఇరువైపులా 40 అడుగుల మేర తారురోడ్డు నిర్మాణం చేపట్టారు. వాహనదారులు నేరుగా రైల్వే వంతెన వద్దకు ,అల్మాస్‌పేటకు వెళ్లాలన్నా ఈ రోడ్డు ఉపయోగపడుతుంది. ఈ రోడ్డు ఉపయోగంలోకి వస్తే ప్రధాన రోడ్లలో ట్రాఫిక్ కొంతమేర తగ్గే అవకాశం ఉంది.

వైఎస్సార్ హయాంలో...
ప్రారంభంలో ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు ఎనిమిది కిలోమీటర్ల మేర పనులు చేపట్టాలని సంకల్పించారు. ఇందులో భాగంగా 6.4 కిలోమీటర్ల మేర ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి రూ. 49 కోట్లు ఖర్చు చేశారు. అంతేకాకుండా బుగ్గవంకపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరం ఉన్న చోట్ల కోట్లాది రూపాయలు వెచ్చించి వంతెనలు నిర్మించారు. అయితే ఎనిమిది కిలోమీటర్ల మేర ప్రొటెక్షన్ వాల్ నిర్మించాల్సి ఉన్నప్పటికీ ఆక్రమణలు ఉండడంతో 12 గ్యాపులు ఏర్పడ్డాయి. ఆయన మరణం తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులుగానీ, టీడీపీ ప్రభుత్వంగానీ ఈ పనులు గురించి పట్టించుకున్న పాపాన పోలేదు.

వైఎస్ జగన్ సీఎం అయ్యాక
వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక బుగ్గవంక ఆధునీకరణ పనుల్లో భాగంగా మిగిలిన పనులను పూర్తి చేసేందుకు శ్రీకారం చుట్టారు. 1.2 కిలోమీటర్ల మేర ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ పనులను చేపట్టారు. ఎనిమిది కిలోమీటర్ల మేర బుగ్గవంకకు ఇరువైపులా 40 అడుగుల వెడల్పుతో రోడ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టారు.అంతేకాకుండా సుందరీకరణ పనులను చేపట్టారు. ఈ పనుల కోసం దాదాపు రూ.62కోట్ల నిధులను వెచ్చించారు. ఇందులో కేవలం రూ.12 కోట్లకు సంబంధించిన పనులను మాత్రమే చేపట్టాల్సి ఉంది. ఈ పనులు పూర్తయితే బుగ్గవంక సుందరీకరణ పూర్తయి నగర వాసులకు ఇబ్బందులు తొలగుతాయి.

సుందరీకరణ పనులు పూర్తి



బుగ్గవంక సుందరీకరణ పనులు 90 శాతం పూర్తయ్యాయి. ఆక్రమణలు తొలగించాం. ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం పూర్తయింది. బుగ్గవంకకు ఇరువైపులా ఒక్కొక్క వైపు నాలుగు కిలోమీటర్ల మేర తారురోడ్డు నిర్మాణ పనులు చేపట్టాం. వీటిని త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాం.
– వెంకట్రామయ్య, ఎస్‌ఈ, ఇరిగేషన్‌శాఖ, కడప

రేపు జిల్లాలో సీఎం పర్యటన



కడప సెవెన్ రోడ్స్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 11 తేదీ జిల్లా పర్యటనకు వస్తున్నారు. పులివెందులలో ముఖ్యమంత్రి వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేస్తారు. అధికారికంగా ఖరారైన సీఎం పర్యటన వివరాలు ఇలా..

- సోమవారం ఉదయం 10.20 కడప ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. -అక్కడి నుంచి 10.25కు హెలికాప్టర్‌లో బయలు దేరి 10.40 పులి వెందులలోని భాకరాపురం హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.
- 10.45కు అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలు దేరి 10.55కు డాక్టర్ వైఎస్ఆర్ గవర్నమెంట్ హాస్పిటల్ వద్దకు చేరుకుంటారు. 11.35 వరకు డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.
- 11.35 రోడ్డు మార్గాన బయలు దేరి 11.45కు బనాన ఇంటి గ్రేటెడ్ ప్యాక్ హౌస్ వద్దకు చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటల వరకు ప్యాక్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గడుపుతారు.
- అనంతరం అక్కడి నుంచి బయలు దేరి 12.10 డాక్టర్ వైఎస్ఆర్ మినీ సెక్రటేరియట్ కాంప్లెక్స్ వద్దకు చేరుకుంటారు. 12.25 వరకు కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గడుపుతారు.
- 12.25కు అక్కడ బయలుదేరి 12.30 డాక్టర్ వైఎస్ఆర్ జంక్షన్ వద్దకు చేరుకొని 12.35 వరకు ఆ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.
- 12.35 నుంచి 12.40 వరకు సెంట్రల్‌బోలే వార్డు ప్రారంభిస్తారు. -అనంతరం అక్కడ బయలు దేరి 12.50కి వైఎస్ జయమ్మ షాపింగ్ కాంప్లెక్స్ వద్దకు చేరుకొని ఒంటి గంట వరకు కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.
- అనంతరం అక్కడ బయలు దేరి 1.05కు గాంధీ జంక్షన్ చేరుకొని 1.10 వరకు జంక్షన్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి బయలు దేరి 1.15 డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ వద్దకు చేరుకొని 1.40 వరకు దాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో గడుపుతారు. -అనంతరం అక్కడ బయలు దేరి 1.50కి ఆదిత్య బిర్లా యూనిట్ వద్దకు చేరుకుంటారు. 2.05 వరకు ఆదిత్య బిర్లా యూనిట్ ఫేస్–1ప్రారంభోత్సవంలో గడుపుతారు.
- అనంతరం అక్కడ బయలు దేరి సమ్మూ గ్లాస్ హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.
- 2.15కు హెలికాప్టర్‌లో బయలు దేరి 2.25కు ఇడుపులపాయ హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.
- 2.30కి రోడ్డు మార్గాన బయలు దేరి 2.35కు వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్ వద్దకు చేరుకుంటారు. 2.55 వరకు పార్క్ ప్రారంభోత్సవంలో గడుపుతారు.
- అ తర్వాత అక్కడి నుంచి బయలు దేరి 3.00 గెస్ట్ హౌస్ చేరుకుంటారు. సాయంత్రం 4 గంటల వరకు రిజర్వ్
- సాయంత్రం 4 గంటలకు గెస్ట్ హౌస్ బయలే దేరి 4.05 ఇడుపుల పాయ హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.
- 4.10కి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలు దేరి 4.25కు కడప ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు.
- 4.35కు కడప ఎయిర్ పోర్ట్ నుంచి విమానంలో బయలు దేరి 5.25కు గన్నవరం ఎయిర్ పోర్ట్ చేరుకుంటారు.
- 5.30 అక్కడి నుంచి రోడ్డు మార్గాన 5.50కి ముఖ్యమంత్రి అధికార నివాసానికి చేరుకుంటారు.

పులివెందులకే తలమానికం మెడికల్ కాలేజీ


వైఎస్సార్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

పులివెందుల: పులివెందులలో సోమవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న వైఎస్సార్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మెడికల్ కళాశాల పులివెందులకే తలమానికంగా చెప్పుకోవచ్చు. దివంగత వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో పులివెందుల్లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని భావించారు. ఇంతలో విధి వక్రీకరించి ఆయన దూరమయ్యారు. నేడు ఆయన కలను ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారు. సోమవారం ముఖ్యమంత్రి మెడికల్ కళాశాలతో పాటు పులివెందుల్లో నూతనంగా నిర్మించిన బనానా ప్యాక్ హౌస్, మినీ సెక్రటేరియట్, సెంట్రల్ బోలేవార్డు, వైఎస్ జయమ్మ షాపింగ్ కాంప్లెక్స్, గాంధీజంక్షన్, ఉలిమెల్ల లేక్ ఫ్రంట్, ఆదిత్యాబిర్లా ఫేజ్–1ను ప్రారంభిస్తారు. అలాగే ఇడుపులపాయలోని వైఎస్సార్ మెమోరియల్ పార్కును ప్రారంభించనున్నారు.

ఏర్పాట్ల పరిశీలన
పులివెందుల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ నెల 11వ తేదీ పులివెందుల ప్రాంతంలో పర్యటించనున్నారు. శనివారం జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, జేసీ గణేష్‌కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్‌లతో కలిసి సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా సీఎం ప్రారంభించే వైఎస్సార్ మెడికల్ కళాశాల, అనంతరం బనానా ఇంటిగ్రేటెడ్ ప్యాక్‌హౌస్ అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ, ఆదిత్యా బిర్లా గార్మెంట్ లిమిటెడ్ ఇండస్ట్రీని వారు పరిశీలించారు. కార్యక్రమంలో పాడా ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఆర్డీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి రెడ్యం గుడ్‌బై


మాట్లాడుతున్న మేయర్ సురేష్‌బాబు, చిత్రంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, రెడ్యం తదితరులు

- బేషరతుగా వైఎస్సార్‌సీపీలోకి..
- వైఎస్సార్, అన్నమయ్య జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కే సురేష్‌బాబు

కడప సెవెన్‌రోడ్స్: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అంటి పెట్టుకొని 42 సంవత్సరాల పాటు అంకితభావంతో పనిచేసినా రెడ్యం వెంకటసుబ్బారెడ్డికి గౌరవం ఇవ్వకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేసి తమ పార్టీలోకి వస్తున్నారని వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ కే సురేష్‌బాబు చెప్పారు. శనివారం కడప వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మైదుకూరు ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, రెడ్యం వెంకటసుబ్బారెడ్డిలతో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2004లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలో రెడ్యంను ఆహ్వానించినా సున్నితంగా తిరస్కరించారని తెలిపారు. ఏ పదవి లేకున్నప్పటికీ టీడీపీకి జిల్లాలో వెన్నెముకగా నిలిచారన్నారు. అయినా అక్కడ తగిన గౌరవం లేకపోవడంతో బేషరతుగా తమ పార్టీలోకి వస్తున్న రెడ్యంను సాదరంగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఆయనకు పార్టీలో తగిన గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీతోనే సామాజిక న్యాయం:

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్నారని రాజీనామా చేసిన టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మల్లికార్జున యాదవ్ తెలిపారు. టీడీపీలో కష్టించి పనిచేసేవారికి తగిన న్యాయం దక్కనందునే ఆ పార్టీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ గెలుపుకోసం పనిచేస్తామని గుడిపాడు మాజీ సర్పంచ్ తుమ్మల వెంకటకొండారెడ్డి తెలిపారు. టీడీపీలో కొనసాగిన 42ఏళ్ల కాలంలో కేసులు జైళ్లు అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ తగిన గుర్తింపు లభించలేదని కేసీ కేనాల్‌ప్రాజెక్టు వైస్ చైర్మెన్ రెడ్యం చంద్రశేఖరరెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యాన సలహాదారుడు సంబటూరు ప్రసాదరెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్యం రామకృష్ణారెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు రఘురామిరెడ్డి, ఓబయ్య యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవం కోసం వైఎస్సార్‌సీపీలో చేరుతున్నా: రెడ్యం
తాను మాజీమంత్రి డీఎల్ రవీంద్రారెడ్డిపై ఫ్యాక్షన్ నడిపిన కారణంగా పలు కేసులతోపాటు ఆర్థికంగా నష్టపోయానని రెడ్యం వెంకటసుబ్బారెడ్డి చెప్పారు. 12 ఏళ్ల క్రితం టీడీపీలోకి దిగుమతి అయిన ఒక నాయకుడి మాటలు విని అధిష్టానం 18 నెలల క్రితం తనను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పదవి నుంచి తొలగించిందన్నారు. మళ్లీ పార్టీలోకి చేర్చుకుంటారన్న ఆశతో ఎదురు చూశానన్నారు. లోకేష్ జమ్మలమడుగు పర్యటనకు వచ్చినప్పుడు తనకు న్యాయం చేస్తానని చెప్పినా హామీ అమలు కాలేదన్నారు. అందుకే గౌవరం లేని చోట మనలేక టీడీపీకి రాజీనామా చేస్తున్నారని ప్రకటించారు. రాజకీయాలకు శాశ్వతంగా దూరం అవుదామనుకున్న సమయంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనతో సంప్రదింపులు నిర్వహించడంతో తాను ఆత్మగౌరవం కోసం వైఎస్సార్‌సీపీలో బేషరతుగా చేరుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో రఘురామిరెడ్డి గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. ఈనెల 13న మైదుకూరులో నిర్వహించే సభలో తాను తమ వర్గీయులు అధికారికంగా వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకుంటామని వెల్లడించారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

YSR జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 86888 30051 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
కడప	రూ. 775/-	మైదుకూరు	రూ. 920/-
కమలాపురం	రూ. 615/-	పులివెందుల	రూ. 760/-
ప్రొద్దుటూరు	రూ. 690/-	జమ్మలమడుగు	రూ. 625/-
బద్వేల్	రూ.1,105/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 93981 89034

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

10-03-2024

వ్యక్తి దారుణ హత్య

పెండ్లిమర్రి : మండలంలోని ఎం.చౌటపల్లె గ్రామానికి చెందిన ఎస్.చిన్న వెంకటేష్(64) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతదేహాన్ని పెట్రోల్ పోసి కాల్చివేశారు. ఈ సంఘటన రెండు రోజుల క్రితం జరిగింది. శనివారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు... చిన్నవెంకటేష్ రెండు రోజుల క్రితం రాత్రి పొలం వద్ద నూగు పంట నూర్పిడికి వెళ్లాడు. అదే రోజు రాత్రి అతన్ని అక్కడే హత్య చేసి సమీపంలోని పొలాలోకి తీసుకెళ్లి పెట్రోల్ పోసి, కంప కట్టెలతో కాల్చివేశారు. మృతుని ముఖం పూర్తిగా కాలిపోయింది. స్థానికులు శనివారం కాలిపోయిన మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారించగా చౌటపల్లె గ్రామానికి చెందిన చిన్న వెంకటేష్‌గా గుర్తించారు. గ్రామంలో వెంకటేష్ ఒక్కడే ఉన్నాడు. కుమారుడు కడపలో నివాసం ఉన్నాడు. కుమార్తెలకు వివాహం చేశాడు. మృతుని కుమారుడు వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదులో పాత గొడవల కారణంగా అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తమ తండ్రిని హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశాడు. గతంలో కూడా ఒకసారి దాడి చేశారని ఇప్పుడు ఈ చర్యకు పాల్పడింది కూడా వారే అయి ఉంటారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్ కుమార్‌రెడ్డి తెలిపారు.

కడపలో అదుపు తప్పిన కారు

– ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ముగ్గురు బాలురకు తీవ్ర గాయాలు


గాయపడిన బాలుడు

కడప అర్బన్ : కడప నగరంలోని రాజారెడ్డి వీధి నుంచి ఎస్పీ బంగ్లా వైపు శనివారం రాత్రి ఓ మహిళ కారు నడుపుతుండగా అదుపు తప్పింది. ఈ సంఘటనలో ఆమె నడుపుతున్న కారు ఎస్పీ బంగ్లా కూడలిలో ఆర్టీసీ బస్టాండ్ వైపు నుంచి ద్విచక్ర వాహనంలో వస్తున్న ముగ్గురు చిన్నారులను ఢీకొంది. దీంతో ముగ్గురు కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే 108 వాహనంలో కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఒన్‌టౌన్ పోలీసులు విచారణ జరుపుతున్నారు.

శ్రీ కోదండరామస్వామి దేవాలయము
తిమ్మారెడ్డిపల్లె(గ్రా),పోరుమామిళ్ల(మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT No.P/COE/414/2024-3 Dt:01.03.2024
దేవాలయ పునర్నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్ సైట్‌ను చూడగలరు. ఇట్లు : ధర్మకర్త

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

ఖాజీపేట : ఖాజీపేట మండలం చెన్నముక్కపల్లె పంచాయతీ కొత్తపల్లె గ్రామం వద్ద వెంకటనాగయ్య (78) అనే వృద్ధుడు రోడ్డు దాటుతుండగా కడప నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న బస్సు ఢీకొంది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE
■ 1000 ఎకరాల శ్రీ గంధం ఫార్మ్ లాండ్ ప్రాజెక్ట్ మార్కెటింగ్ చేయుటకు రియల్ ఎస్టేట్/ ఇన్సూరెన్స్ ఏజెంట్లు, టీచర్లు కావలెను. క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. నెలకు కనీసం 2 లక్షలు సంపాదించే అవకాశం. కాల్: 9121423425

TO-LET
■ కమర్షియల్ బిల్డింగ్ బాడుగకు ఇవ్వబడును. కడప టౌన్ 7 రోడ్ల సర్కిల్ సాయిబాబా స్కూల్ ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్ 1050 చ॥ అడుగులు సెల్లార్ 750 చ॥ అడుగుల గోడౌన్ కలదు. పార్కింగ్ సౌకర్యం కలదు. Cont 9440651666

SERIVCES

BUSINESS OFFER
■ we are ready to invest longterm Projects All Over The world: + 91 8754809650

శివశక్తి జ్యోతిష్యాలయం
■ ఉచిత జ్యోతిష్యం. ఉద్యోగం, వ్యాపారం, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు, వశీకరణం. ఇంకా ఎటువంటి సమస్యలున్నా 3 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబడును. సెల్ : 76767 08840.

CHANGE OF NAME
■ I, BANU BE W/o SHAIK KHADER VALI (OLD NAME) D.NO.10/96-4, NABIKOTA, KADAPA CITY, YSR KADAPA DIST. HERE CHANGE MY NAME AS SHAIK BANU BEE W/o SHAIK KHADAR VALI (NEW NAME)
■ I, GOODY JAFFER MOHUDDIN S/o GOODY MOHAMMED GOUSE (OLD NAME) R/o 3-1-74 GANDHI ROAD URAVAKONDA. HEREBY CHANGE MY NAME TO GOODY JAFFER MOHIDDIN (NEW NAME) FOR ALL PURPOSES

HEALTH CARE
■ శ్రీ రంగ హాస్పిటల్ డా॥ రంగప్రసాద్ (18 సం॥ అనుభవం) (సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్) బి.పి, షుగర్, థైరాయిడ్, పెరాలసిస్, మైగ్రేన్, షుగరు పుండ్లు, జ్వరములు అన్ని వ్యాధులకు స్క్రీనింగ్ చేసి చూడబడును. పాత బస్టాండు, కడప శివాలయం ప్రక్కన సెల్ 9014908128

NEURO
■ డా॥ M.సుధాకర్‌రావు, M.D(Gold Medalist) D.M (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస, నరముల జబ్బులు చూడబడును. సెవెన్ రోడ్స్ ... 08577-2250600, 9849916060

■ శిరీష న్యూరో కేర్: మెదడు, వెన్నముక & నరముల వైద్య నిపుణులు డా.సి.శిరీషరాణి, Consultant Neurologist, DM (Neurology) M.D (General Medicine), MBBS University Topper, Gold Medalist పక్షవాతం, మూర్ఛ/ ఫిట్స్, మెడ నొప్పి, నడుమునొప్పి, తిమ్మిర్లు, మంటలు, నరముల సమస్య, కండరముల జబ్బులు, తలతిరగడం, మతిమరుపు, నిద్రసమస్యలు, సంపూర్ణ అవగాహనతో వ్యాధి నిర్ధారణ- అధునాతన చికిత్స మా ప్రత్యేకత. డో.నెం. 10-13-488, రెడ్డి&రెడ్డి కాలనీ, విజయ దయాగ్నస్టిక్ సెంటర్ వీధి, తిరుపతి. 8688663108.

WANTED
■ కడప టౌన్‌లోని GMR స్కూల్‌లో పనిచేయుటకు అనుభవజ్ఞులైన ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ (1 to 5) మరియు హై స్కూల్ (6 to 10) టీచర్లు (అన్ని సబ్జెక్టులకు) హాస్టల్ వార్డెన్‌లు మరియు అడ్మిషన్స్ చేయుటకు PRO లు కావలెను. 8900041111, 7382183100
■ శ్రీవేణి టీచర్స్ ... నందు రిసెప్షన్ మరియు ... 7386887738, 8297849738

■ ప్రముఖ కార్పొరేట్ Company వారి Franchise తో మంచి Income పొందండి మరియు CENTRAL GOVT. WORKS మండలాల వారిగా చేయుటకు, ఆసక్తిగలవారు సంప్ర : 9000977523.
■ డియాస్ నాన్‌సర్జికల్ స్లిమ్మింగ్ & న్యూట్రిషన్ క్లినిక్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ మరియు ఫిజియోథెరపిస్టులు కావలెను. Qual: Receptinist - Degree/Inter, Physiotherpist - BPT. Sandhya Circle, Kadapa సంప్ర: 8886018602
■ సుకున్ ఫర్నిచర్ నందు పనిచేయుటకు సేల్స్ మేన్ (లేడీస్/జెన్స్) కావలెను. అర్హత 10^{th} ఆపైన ఖాదరబాద్, మైదుకూరు రోడ్, ప్రొద్దుటూరు. సంప్ర: 9949287857
■ ప్రముఖ ప్రింటింగ్ ప్రెస్ నందు పని చేయుటకు కంప్యూటరు నందు అనుభవం కలిగిన ఆపరేటర్ మరియు సూపర్ వైజర్ కావలెను. ఫోన్ : 9880111119, 08562-222557 ఆఫీస్ : నాగరాజుపేట, కడప.
■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964
■ కడప టౌన్ సమీపంలోని KK HERBAL MARKETING సంస్థ నందు పనిచేయుటకు FEMALE & MALE 0 TO 1YEAR అనుభవం గల డిగ్రీ/ఇంటర్ కావలెను. SALARY 9000+INCENTIVES CELL: 7013520070, 9392284394.
■ తిరుపతికి అతి దగ్గర పాఠశాలలోని కార్పొరేట్ స్కూల్‌కి లేడీ టీచర్స్ (All Subjects), రిసెప్షనిస్ట్, PROలు కావలెను. దూర ప్రాంతాల వారికి ఫుడ్ & రూమ్ సౌకర్యం. 8008337562, 9966667562.
■ కడపలో ఉన్న సినిమా హాల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 11000 జీతం 12 గం॥ డ్యూటీ. 7702836190, 9885698190
■ హైదరాబాద్‌లో తుర్కయాంజల్, గ్రీన్ సిటీలో తొర్రూర్, కోహెడ, జనచైతన్యలో హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు కొనబడును. సంప్ర. 8849688626 / 8848089912.
■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376.
■ 33 KV & 132 KV ట్రాన్స్‌ఫార్మర్ అసెంబ్లర్లు, వైండర్లు కావలెను. KK Rao Transformers Ph: 9440807020, 9440940940, HYD.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారులు వారి ప్రకటనలకు బాధ్యత వహిస్తారు. ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

ఎయిర్‌పోర్టుకు కొత్త శోభ

- ఇప్పటికే రూపురేఖలు మారిన కడప ఎయిర్‌పోర్టు
- రూ.266 కోట్లతో నూతన టర్మినల్ భవనానికి శంకుస్థాపన
- నేడు వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- హాజరుకానున్న ఎంపీ అవినాష్‌రెడ్డి, డిప్యూటీ సీఎం, ఇతర అధికారులు
- ఎంపీ అవినాష్‌రెడ్డి కృషి ఫలితంగా ఒనగూరుతున్న సౌకర్యాలు


ఎయిర్‌పోర్టు న్యూ డొమెస్టిక్ టెర్మినల్ భవనం నమూనా

కడప కోటిరెడ్డి సర్కిల్ : కడప విమానాశ్రయం సరికొత్త శోభను సంతరించుకుంటోంది. అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయి. రూ. 266 కోట్లతో న్యూ టర్మినల్ భవన నిర్మాణంతో పాటు ఇతర పనులకు శ్రీకారం చుట్టేందుకు టెండర్లను కూడా ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా పిలిచింది. ఈ నేపథ్యంలో న్యూ టర్మినల్ భవన నిర్మాణానికి ప్రధాన మంత్రి మోదీ వర్చువల్ విధానంలో ఆదివారం ఉదయం 11 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య, యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ సివిల్ ఏవియేషన్ రోడ్ ట్రాన్స్‌పోర్టు జనరల్ విజయ్‌కుమార్ సింగ్, పలువురు రాజ్యసభ సభ్యులు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి కడప ఎయిర్ పోర్టు నుంచి కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, డిప్యూటీ సీఎం ఎస్‌బి అంజద్‌బాషా, కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి హాజరు కానున్నారని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ సుజిత్‌కుమార్ పొద్దార్ తెలిపారు. తిరుపతి, విజయవాడ, రాజమండ్రి తరహాలో కడప ఎయిర్‌పోర్టును తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం రూ. 266 కోట్లతో న్యూ డొమెస్టిక్ టెర్మినల్ భవన నిర్మాణంతోపాటు మూడు ఏరో బ్రిడ్జిలు నిర్మించనున్నారు. అంతేకాకుండా అత్యాధునిక సౌకర్యాలతో ఎయిర్‌పోర్టును తీర్చిదిద్దారు.

రూ. 266 కోట్లతో న్యూ టర్మినల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ఇటీవల ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా కడప ఎయిర్‌పోర్టు అభివృద్ధికి రూ. 266 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధానంగా ఈ మొత్తంతో 16, 455 చదరపు మీటర్లలో న్యూ డొమెస్టిక్ టెర్మినల్ భవన నిర్మాణంతోపాటు మూడు ఏరో బ్రిడ్జిలు నిర్మించనున్నారు. ఏరో బ్రిడ్జిల నిర్మాణం పూర్తయితే టెర్మినల్ భవనం నుంచి నేరుగా విమానంలోకి చేరుకునే అవకాశం ఉంటుంది. వర్షం వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణికులు విమానం వద్దకు చేరుకోవచ్చు. ప్రస్తుతం బస్సు ద్వారా ప్రయాణికులు అక్కడికి చేరుకుంటున్నారు.

అత్యాధునిక సౌకర్యాలు

కడప విమానాశ్రయాన్ని అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు మార్గం సుగమమైంది. ఇందుకు సంబంధించి నిధులు విడుదల కావడంతో పనులు త్వరగా చేపట్టి పూర్తి చేసేందుకు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సిద్ధమైంది. ఆ దిశగా ప్రభుత్వం, అధికారులు అడుగులు వేశారు. ఆధునిక సౌకర్యాలంటే ఎస్కలేటర్, అధునాతనమైన లిఫ్ట్, సెంట్రలైజ్డ్ ఏసీ, బ్యాగేజీ కన్వేయర్ బెల్ట్, మూడు ఏరో బ్రిడ్జిలు, టెర్మినల్ భవనం, ఇతరత్రా పనులను చేపట్టనున్నారు. అంతేకాకుండా న్యూ కారు పార్కింగ్, అప్రోచ్‌రోడ్లు, బ్యూటిఫికేషన్, సెంట్రల్ లైటింగ్ పనులు కూడా చేపట్టనున్నారు.

పెద్ద విమానాలు వచ్చేందుకు అవకాశం

కడప విమానాశ్రయంలో పెద్ద విమానాలు రాకపోకలు సాగించేందుకు అనుకూలమైన రన్‌వేను అభివృద్ధి చేశారు. పనులు పూర్తయితే పెద్ద విమానాలు ఇక్కడ దిగేందుకు అన్ని వసతులు ఉన్నాయి. ఇప్పటికే నైట్ ల్యాండింగ్‌కు సంబంధించి డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ అనుమతి వచ్చిన తర్వాత పనులన్నీ పూర్తయ్యాయి. రన్‌వే పెంపుతోపాటు రన్‌వే లైటింగ్, అప్రోచ్ లైటింగ్, పార్కింగ్ బే లైటింగ్, 2.5 కిలోమీటర్ల రన్‌వే, సెక్యూరిటీ, పెరిమీటర్ లైటింగ్, పెరిమీటరు రోడ్డు తదితర సౌకర్యాలన్నీ కూడా విమానాశ్రయంలో పూర్తయ్యాయి. దీంతో నైట్ ల్యాండింగ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా విమానాలు దిగేందుకు అవకాశం ఉంటుంది.

కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక కృషి

కడప ఎయిర్‌పోర్టు అభివృద్ధి విషయంలో పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వస్తున్నారు. ఎప్పటికప్పుడు ఎయిర్ పోర్టు విస్తరణ మొదలుకొని ఫారెస్ట్ అనుమతులతో పాటు కొండల్లో సిగ్నల్ లైట్ల విషయంలోను ప్రత్యేక చొరవ కనబరిచారు. కేంద్ర మంత్రులతో పాటు విమానయాన శాఖ అధికారులతోను ఎప్పటికప్పుడు చర్చిస్తూ ఎయిర్‌పోర్టు పురోగాభివృద్ధిలో ప్రత్యేక పాత్ర పోషించారు. ఒకనాడు అంతంత మాత్రంగా సౌకర్యాలతో ఉన్న ఎయిర్ పోర్టు ఈనాడు ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పథంలో పయనిస్తుందంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కృషి ఫలితమేనని చెప్పక తప్పదు.

కొత్త టెర్మినల్ భవనంతో 700 మంది ప్రయాణికులకు సౌకర్యం

కొత్త డొమెస్టిక్ టెర్మినల్ భవనం పూర్తయితే 700 మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు కడప విమానాశ్రయంలో అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఉన్న టెర్మినల్ భవనం ద్వారా 40+40 (80) మందికి మాత్రమే అవకాశం ఉంది. ఏడు విమానాలు పార్కింగ్ చేసేందుకు కడప విమానాశ్రయంలో స్టాండ్‌లను ఏర్పాటు చేశారు. అభివృద్ధి పనులు పూర్తయితే ఏ–320 (180మంది) ప్రయాణించే పెద్ద విమానాలు ఇక్కడి నుంచి నడిపేందుకు వీలు ఉంటుంది. ప్రస్తుతం 70 మంది సామర్థ్యం ఉన్న విమానాలు మాత్రమే నడుస్తున్నాయి.

పారదర్శకంగా ఇంటర్ పరీక్షలు

– ఆర్ఐఓ బండి వెంకట సుబ్బయ్య



కడప ఎడ్యుకేషన్ : జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్షా కేంద్రాలలో ఇంటర్ పరీక్షల నిర్వహణ చాలా పారదర్శకంగా జరుగుతోందని ఇంటర్మీడియట్ ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ నేపథ్యంలో శనివారం ఆయన తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మార్చి 1వ తేదీ నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కాగా ఇప్పటి వరకు జిల్లాలో ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు మాత్రమే నమోదైందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఆర్ఐఓ కార్యాలయంతోపాటు ఇంటర్ బోర్డు నుంచి సైతం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా 69 పరీక్షా కేంద్రాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు జరుగుతున్నాయన్నారు. సంబంధిత పరీక్షల నిర్వహణను కమాండ్ కంట్రోల్ ద్వారా నిత్యం పర్యవేక్షిస్తున్నామన్నారు.

14152 మంది విద్యార్థులు హాజరు

జిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షకు సంబంధించి జనరల్, ఒకేషనల్ కోర్సులకు కలిసి మ్యాథ్స్– 1బి, జువాలజీ, హిస్టరీ సబ్జెక్టులకు 14758 మంది విద్యార్థులకు 14152 మంది హాజరయ్యారన్నారు. 606 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు


గాయపడిన కానిస్టేబుల్ గంగాధర్

కొండాపురం/ముద్దనూరు : మండల పరిధిలోని తాళ్లప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న గంగాధర్ అనే కానిస్టేబుల్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. శనివారం తన స్వగ్రామం గూడెంచెరువు నుంచి తాళ్లప్రొద్దుటూరుకు వస్తుండగా మార్గమధ్యంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విద్యుత్ ప్రమాదానికి గురైన విద్యార్థి మృతి


విద్యుత్‌షాక్‌కు గురైన సిద్ధీశ్వర్(ఫైల్)

బి.కోడూరు : మూడు రోజుల క్రితం విద్యుత్ ప్రమాదానికి గురైన బత్తెలసిద్దీశ్వర్ అనే విద్యార్థి శనివారం చికిత్స పొందుతూ తిరుపతి రుయా ఆసుపత్రిలో మృతి చెందాడు. మండలంలోని తంగేడుపల్లె గ్రామానికి చెందిన బత్తల బాలసిద్దయ్య కుమారుడు బత్తల సిద్దీశ్వర్ పొలం వద్ద ఉన్న తన అన్నకు మధ్యాహ్న భోజనాన్ని తీసుకెళ్లాడు. ఆ సమయంలో ఆ గ్రామానికి చెందిన ఓ రైతు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు తెగి పడి ఉన్న విద్యుత్ తీగలు తగిలి సిద్దీశ్వర్ విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం మూడు రోజుల క్రితం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సిద్దీశ్వర్ బద్వేలు పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు.

రూ.20 లక్షలు నగదు సీజ్

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఎం.వెంకటరామిరెడ్డి వద్ద నుంచి రూ.20 లక్షలు నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రంలోని గదక్ నుంచి హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రొద్దుటూరుకు వెళుతున్న వెంకటరామిరెడ్డిని తనిఖీ చేశారు అతని వద్ద సుమారు రూ. 20 లక్షలు నగదు దొరికింది. అయితే ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఆ మొత్తాన్ని ఐటీ శాఖ వారికి అప్పగించామన్నారు.

కడపలో కిడ్నాప్ కలకలం.!

- తనను కొట్టి 33 తులాల బంగారు ఆభరణాలు లాక్కెళ్లారని ఆరోపణ
- సంఘటనపై అనేక అనుమానాలు
- సమగ్రంగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్న పోలీసులు


ఫిర్యాదుదారుడు ఇలియాజ్

కడప అర్బన్ : కడప నగరం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారు జామున ఓ వ్యక్తిని ఆటోలో నుంచి కిడ్నాప్ చేసి, అతన్ని తమ వెంట తీసుకుని వెళ్లి దాదాపు 33 తులాల బంగారు ఆభరణాలను లాక్కెళ్లారని సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం హల్‌చల్ చేసింది. ఒక్కసారిగా పోలీసులు, స్థానికంగా ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఈ సంఘటనతో పోలీసులు తమ ఉన్నతాధికారులకు సమాచారం తెలియజేసి వెంటనే రంగంలోకి దిగారు. ఈ సంఘటనకు సంబంధించి కొన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.

- కడప నగరం ఖలీల్ నగర్‌కు చెందిన ఇలియాజ్ తన స్నేహితుడు వినాయక్‌నగర్‌కు చెందిన బిలాల్‌తో కలిసి ఫిబ్రవరి 19న దుబాయ్‌కి వెళ్లివస్తానని ఇంటిలో చెప్పి వెళ్లాడు. 21న అక్కడికి చేరుకున్నారు. అదేనెల 26న ఇలియాజ్ మాత్రం కడపకు వెళతానని స్నేహితుడికి చెప్పి వచ్చాడు. వచ్చేటప్పుడు బిలాల్, తన దగ్గరున్న డబ్బుతో 43 తులాల బంగారు ఆభరణాలను కొనుగోలు చేసి ఇలియాజ్ చేతికి ఇచ్చి కడపలో తన బంధువులకు ఇవ్వమని చెప్పి పంపాడు. ఇలియాజ్ 26వ తేదీన తెల్లవారుజామున ముంబయిలో దిగాడు. అక్కడి నుంచి డార్జిలింగ్‌లో ఉన్న తన రెండవ భార్య దగ్గరికి వెళ్లాడు. తరువాత ఈనెల 6వ తేదీన డార్జిలింగ్ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నాడు. అక్కడి నుంచి బిలాల్‌కు, ఇలియాజ్‌కు ఇద్దరికి స్నేహితుడైన అస్లాం ద్వారా ఈనెల 8వ తేదీన రాత్రి 11 గంటలకు హైదరాబాద్‌లో బస్సెక్కాడు. శనివారం తెల్లవారుజామున కడప ఏడురోడ్ల కూడలిలో బస్సుదిగి ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కాడు. అప్పటికే బిలాల్ తన స్నేహితులకు, కుటుంబ సభ్యులకు ఇలియాజ్ దుబాయ్ నుంచి కడపకు బంగారును తీసుకుని వచ్చాడని, వస్తే అతని దగ్గరి నుంచి బంగారును తీసుకోవాలని చెప్పాడు. తన దగ్గరి నుంచి వచ్చినప్పటి నుంచి ఇలియాజ్ ఫోన్ పనిచేయలేదని కూడా చెప్పాడు. ఈ క్రమంలోనే బిలాల్‌కు, ఇలియాజ్‌కు స్నేహితుడైన అస్లాం గత రాత్రి హైదరాబాద్‌లో బస్సెక్కించిన విషయం బిలాల్‌కు తెలియజేశాడు. ఇలియాజ్ కడపలో బస్సు దిగి ఆటో ఎక్కగానే బిలాల్ బంధువులు హుసేన్, పర్వేజ్, మరో ఇద్దరు స్నేహితులు కలిసి వెంబడించారు. శివలింగం బీడీ వీధిలోకి రాగానే అక్కడి నుంచి అతనితో వాగ్వాదానికి దిగారు. తరువాత అతన్ని ఆటోలో తమ వెంట కిడ్నాప్ చేసుకుని వెళ్లారు. కొంతసేపటికి ఇలియాజ్ కిడ్నాప్‌కు గురయ్యాడని అతని తల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన సీఐ ఇబ్రహీం, పోలీసులు ఇలియాజ్ ఆచూకీ కోసం వెతికారు. కొంతసేపటికి ఇలియాజ్ తాను క్షేమంగానే వున్నానని, తన దగ్గరికి వచ్చిన వారు 33 తులాల బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కెళ్లారని ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదును పోలీసులు స్వీకరించారు.
- బాధితుడిని పోలీసులు ప్రాథమికంగా విచారించిన సమయంలో తాను బిలాల్ పంపిన 43 తులాల బంగారులో 10 తులాలు అమ్మేసి జల్సా చేశానని, మిగిలిన 33 తులాల బంగారు ఆభరణాలను వారు లాక్కెళ్లారని తెలిపాడు. మరలా కొంత సమయం తరువాత ఇలియాజ్ తాను మొదట భయపడి అలా చెప్పానని, తన స్నేహితులు, బంధువుల దగ్గర దాదాపు రూ. 26 లక్షలు మేరకు అప్పులు చేసి బంగారును కొనుగోలు చేసి తీసుకుని వచ్చేందుకు బిలాల్‌తో పాటు వెళ్లానని చెప్పాడు. తాను దుబాయ్‌లో బంగారును కొనుగోలు చేశానన్నాడు. తన వెంట తెచ్చిన బంగారులో 10తులాలు హైదరాబాద్‌లో విక్రయించి జల్సాకు పాల్పడ్డానని,, మిగతా 33 తులాల బంగారును బిలాల్ తరపున వచ్చిన వారు లాక్కెళ్లారని తెలియజేశాడు. కాగా బాధితుడు చెబుతున్న విషయాలు ఒకదానికొకటి పొంతన లేకుండా ఉండటంతో ఈ సంఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సమగ్రంగా విచారిస్తున్నాం



ఈ సంఘటనలో బిలాల్. ఇలియాజ్‌ల మధ్య జరిగిన సంఘటనల గురించి సమగ్రంగా విచారిస్తున్నామని కడప టూటౌన్ సీఐ జి. ఇబ్రహీం వెల్లడించారు. ఎవరు బంగారును కొనుగోలు చేశారు? ఎవరు కడపకు పంపించారు లేక తీసుకుని వచ్చారు? ఇలియాజ్ ఫిబ్రవరి 26న వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ సంఘటనలు చోటుచేసుకున్నాయి? అనే విషయాలపై విచారణ చేస్తున్నామన్నారు. బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

– కడప టూటౌన్ సీఐ ఇబ్రహీం వెల్లడి

దస్తగిరి చెప్పేదాంట్లో నిజం లేదు

రోడ్డు ప్రమాద బాధితుడు చిన్న కదిరప్ప


కదిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు చిన్న కదిరప్ప

కదిరి : పులివెందుల–కదిరి మార్గమధ్యంలో ఉన్న నామాలగుండు వద్ద శనివారం జరిగిన బైక్ ప్రమాదంలో శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పులిగుండ్లపల్లికి చెందిన కూలి పని చేసుకునే దళిత చిన్న కదిరప్పకు తీవ్ర గాయాలయ్యాయి. అతను ప్రస్తుతం కదిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నకదిరప్ప తన తండ్రి షేక్ హాజీవలీని చంపడానికి వచ్చాడంటూ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి కట్టుకథ అల్లాడు. దీన్ని ఎల్లో మీడియా అందిపుచ్చుకుంది. నిజానిజాలు తెలుసుకోకుండానే దస్తగిరి చెప్పిందే వేదం అన్నట్లుగా తెగ ప్రసారం చేసింది. వాస్తవమేంటో బాధితుడు చిన్న కదిరప్ప మాటల్లోనే..

'నాకు ఏడుగురు కూతుర్లు. పెద్దకూతురు నాగేశ్వరిని పులివెందులలోని బాకరాపేటకు చెందిన ప్రసాద్‌కు ఇచ్చి పెళ్లి చేశాను. శుక్రవారం (8వ తేదీన) కూతురింటికి పోయి శనివారం మళ్లీ కదిరికి బయలుదేరాను. బస్సు కోసం పులివెందులలో రోడ్డు పక్కన నిలబడుకోనుంటే..మాకు బంధువైన తలుపుల మండలం శిద్దుగూరిపల్లికి చెందిన మల్లికార్జున బైక్ మీద వెళ్తూ నన్ను చూసి ఆపి బండిలో ఎక్కించుకున్నాడు. చార్జీ డబ్బులు మిగిలిపాయ.. అనుకొని ఎక్కాను. బండి స్పీడ్‌గా పోతూ నామాలగుండు దగ్గరకు రాగానే బ్రిడ్జి దగ్గర పొరపాటున ఫుట్‌పాత్‌కు తగిలిచ్చాడు. నేను కిందపడిపోయినా. అదే సమయంలో ఎదురుగా ఒకాయన వస్తుంటే ఆయనకు కూడా పొరపాటున బండి తగిలి కన్ను దగ్గర చిన్న గాయమైంది. ఆయన ఎవరో కూడా మాకు తెలీదు. కావాలనే బండి తగిలించారంటూ ఆయన నన్ను కొట్టడానికి వచ్చాడు. అక్కడ పడిపోయిన నా సెల్‌ఫోన్ తీసుకుంటుంటే దాన్ని కూడా లాక్కున్నాడు. నాకు తల నుంచి రక్తం కారిపోతుంటే అక్కడున్న జనాలు చూసి ఆయన దగ్గర నుంచి నా సెల్ ఇప్పించారు. అక్కడున్న వారిలో ఎవరో 108కు ఫోన్ చేసి అంబులెన్స్‌ను పిలిపించి నన్ను తలుపుల ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి కదిరి ప్రభుత్వాసుపత్రికి తెచ్చారు' అని చిన్న కదిరప్ప వివరించాడు. 'మీరే ఆయన్ను చంపాలని ప్రయత్నించారంట..నిజమేనా?' అని కదిరప్పను పాత్రికేయులు ఆసుపత్రిలో ప్రశ్నించగా.. 'నాకు దెబ్బలు తగిలి ప్రాణం పోతుంటే వాడెవడో ఎందుకు అట్ల జెప్పినాడు?' దీంట్లో ఏందో రాజకీయం ఉంది. మేము కూలీనాలీ చేసుకునేటోళ్లం. మాకెందుకు నాయనా అట్లాంటివి' అని అన్నాడు. బైక్ ప్రమాదంలో గాయపడిన కదిరప్ప ఫిర్యాదు మేరకు పులివెందుల సీఐ శంకర్‌రెడ్డి కేసు నమోదు చేసుకున్నారు.

అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధి


శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, మేయర్ సురేష్‌బాబు

కడప కోటిరెడ్డి సర్కిల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజద్‌బాషా, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, నగర మేయర్ కె.సురేష్ బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ బస్సు డిపోలో వీరు రూ. 9.68 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన కడప బస్ డిపో గ్యారేజిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్టీసీని మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వరరావు, ఆర్ ఎం గోపాల్ రెడ్డి, డీఎం డి.డిల్లేశ్వరరావు, స్థానిక నాయకులు నారపు రెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, ఏపీఎస్‌ఆర్టీసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Union Bank యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ బ్రాంచ్ (01311), కె.టి.రోడ్డు, టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, తిరుపతి. ఫోన్ నెం. 93248 01311

స్థిరాస్తి విక్రయము కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీత పేరు : 1. శ్రీ గోపాల్ ఆటో సర్వీస్, మేనేజింగ్ పార్టనర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న : శ్రీ టి.ఉదయ్‌కుమార్, డి.నెం.19-3-13ఎస్, రేణిగుంట రోడ్డు, తిరుపతి.
షోరూం చిరునామా : డి.నెం. 10-287/1, ఆర్టీసీ బస్ స్టాండ్ దగ్గర, మైదుకూరు రోడ్డు, ప్రొద్దుటూరు, కడప జిల్లా
భాగస్వాములు & హామీదారులు : 2. శ్రీ టి.ఉదయ్‌కుమార్, 3. శ్రీమతి టి.హరిప్రియ, ...
బకాయి మొత్తం : తేది. 29.02.2024 నాటికి రూ. 4,71,85,597.79 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్లు & ఇతర చార్జీలు.
స్థిరాస్తి వివరములు : కడప జిల్లా, ప్రొద్దుటూరు సబ్-జిల్లా, మైదుకూరు రోడ్డు, ... సర్వే నెం. 316/2 మరియు 317/2 లో డి.నెం. 10/287-1 ...
ఐటమ్ నెం.1 : ఎ.0-13 సెంట్లు లేదా 629.2 చ.గ.లు ...
ఐటమ్ నెం.2 : ఎ.0-01 సెంట్లు లేదా 48.4 చ.గ.లు ...
ఐటమ్ నెం.3 : ఎ.0-05 సెంట్లు లేదా 242.2 చ.గ.లు ...
రిజర్వు ధర : రూ. 7,48,00,000.00 | ధరావతు : రూ. 74,80,000.00 | బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,48,000/-

వేలం తేది మరియు సమయం : 16-04-2024 & మధ్యాహ్నం 12.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం. వరకు

10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో, వేలం ముగిసే ముందు చివరి 10 నిమిషాల లోపు బిడ్ వేసే ప్రతి సారి ఇ-వేలం ముగింపు 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

ఆస్తుల విక్రయమునకు సంబంధించిన మరిన్ని ఇతర నియమ నిబంధనలకు తెలియజేసిన లింక్ https://www.ibapi.in సందర్శించగలరు.
రిజిస్ట్రేషన్ మరియు లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు https://mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp నందు చూడగలరు.

తేది : 07.03.2024, ప్రదేశం : తిరుపతి | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా